## రాష్ట్రాన్ని ప్రగతిలో ముందుంచిన

# కేసీఆరే మళ్లీ రావాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవిందనాయక్**

**బంజారాల ఆత్మీయ సమ్మేళనం**

మంగపేట, నవంబర్ 8 : రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన కేసీఆర్ ప్రభుత్వమే మళ్లీ రావాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవిందనాయక్ అన్నారు. మండలంలోని కమలాపురం బిల్ట్ కాలనీలో బుధవారం నిర్వహించిన బంజారాల ఆత్మీయ సమ్మేళనానికి ఆయనతో పాటు బీఆర్ఎస్ నాయకులు భూక్యా దేవ్‌సింగ్, అజ్మీరా ధరంసింగ్, జిల్లా రైతు బంధు సమితి సభ్యుడు, క్లస్టర్ ఇన్‌చార్జి పచ్చా శేషగిరిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతతూ ఇప్పటి వరకు ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలుపర్చిన సంక్షేమ పథకాలను వివరించారు. మూడోసారి కేసీఆర్ సీఎం అయ్యాక మ్యానిఫెస్టోలోని పథకాలు అమలవుతాయన్నారు. ఓట్ల కోసం కొంతమంది మోసగాళ్లు గ్రామాల్లోకి వస్తున్నారని, వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. తెలంగాణ ప్రజలు ఇతర పార్టీల మాయ మాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో బంజారా నాయకులు, మహిళలు పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ముందుగా కమలాపురం అంబేద్కర్ సెంటర్‌లో బంజారా మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. సమావేశంలో బీఆర్‌టీయూ ములుగు డివిజన్ అధ్యక్షుడు కుర్బాన్‌అలీ, సహకార సంఘం డైరెక్టర్ సిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్, బంజారా నాయకులు బానోత్ బసురాం నాయక్, గుగులోత్ సంజీవులు, పోరిక కిషన్ నాయక్, జాటోత్ గోపి నాయక్, గుగులోత్ సమ్మక్క నాయక్, పోరిక శ్యాంలాల్ నాయక్, తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు.


బంజార సమ్మేళనంలో మాట్లాడుతున్న గోవిందనాయక్


తాడ్వాయి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న మల్లయ్య


గోవిందరావుపేటలో శ్రేణుల ప్రచారం


వెంకటాపూర్ : ప్రచారం చేస్తున్న నాయకులు

# ఊరూరా ఉద్యమంలా ప్రచారం

- ఇంటింటికీ వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు
- అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరణ
- కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థన
- నాగజ్యోతిని గెలిపించాలని వినతి

ఏటూరునాగారం, నవంబర్ 8 : బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపును కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు ఊరూరా ఉద్యమంలా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇంటింటికీ వెళ్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్నారు. నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని 1, 4, 10, 11 వార్డుల్లో బుధవారం ప్రచారం చేపట్టారు. పథకాలు మరింత మందికి అందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో పార్టీ మండలాధ్యక్షుడు సునీల్ కుమార్, జడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, నాయకులు ఖలీల్, బాస పుల్లయ్య, మెరుగు వెంకటేశ్వర్లు, గండెపల్లి నర్సయ్య, చెన్న రాంబాబు, ఇజాజ్, బాసాని శేఖర్, వావిలాల రాంబాబు, రాంనర్సయ్య, దేపాక శ్రీరాములు, వావిలాల కొంరయ్య, సామ్యూల్, మందపల్లి చంద్రం, ముంజ రాజేందర్,చిప్ప నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


ఏటూరునాగారం : ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు

**తాడ్వాయిలో..**

తాడ్వాయి : మండలంలోని ఊరట్టం జీపీ పరిధి కన్నెపల్లి, కొత్తూరు గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముందుగా కన్నెపల్లిలోని సారలమ్మను దర్శించుకున్న అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని ప్రజలు ఆదరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాగా, కాంగ్రెస్ నుంచి గజ్జల పవన్ బీఆర్ఎస్‌లో చేరగా ఆయనకు మల్లయ్య గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంది శ్రీధర్, గ్రామ అధ్యక్షుడు గజ్జల మహేందర్, కోరం సమ్మక్క, నీలం విజయ, గజ్జల రాంబాబు, చర్ప చంద్రశేఖర్, దొంది లక్ష్మయ్య, అంబాల రాందాస్, సోలో వెంకన్న, సాయం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

**గోవిందరావుపేటలో..**

గోవిందరావుపేట : సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలతో పాటు ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. బడే నాగజ్యోతికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. బుధవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సూరపనేని సాయికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. అలాగే మండలంలోని 18 జీపీల్లో ఆయా అధ్యక్షుల ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామ కమిటీల అధ్యక్షులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**వెంకటాపూర్‌లో..**


వెంకటాపూర్ : మండలంలోని పాలంపేటలో సర్పంచ్ డోలి రజితాశ్రీనివాస్, క్లస్టర్ ఇన్‌చార్జిలు మాడుగుల రమేశ్, సాదా యాదగిరి గ్రామ కమిటీ అధ్యక్షుడు దావు బాబు, నల్లగుంటలో సర్పంచ్ మందల సుచరితాశ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేశవాపూర్‌లో బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ రాజుకుమార్, వెంకటాపూర్‌లో సర్పంచ్ మెడబోయిన అశోక్, ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్య, ఎంపీటీసీ పోశాల అనితా వీరమల్లు, నర్సాపూర్, సింగరగుంటపల్లి, ఇంచెంచెరువుపల్లి గ్రామాల్లో నర్సాపూర్ క్లస్టర్ ఎన్నికల ఇన్‌చార్జి ఆకిరెడ్డి వెంకట రామ్మోహన్‌రావు, రామంజాపూర్‌లో ఎన్నికల ఇన్‌చార్జి కూరెళ్ల రామాచారి, వెల్తుర్లపల్లిలో సర్పంచ్ జగన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారరీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమాల్లో నాయకులు వకుళాభరణం శ్రీనివాస్, మూల రత్నాకర్, కారుపోతుల సత్యం, బాసాని హనుమంతరావు, ధర్మయ్య, గ్రామ కమిటీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, 100 ఓట్ల, బూత్ ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో మూడు నామినేషన్ల దాఖలు

**కాంగ్రెస్ నుంచి సీతక్క.. స్వతంత్రులుగా ఇద్దరు**

**నిబంధనలు అతిక్రమించిన కాంగ్రెస్ నాయకులు**

ములుగు రూరల్, నవంబర్ 8 : ములుగు అసెంబ్లీ స్థానానికి బుధవారం మరో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ తరుపున ఎమ్మెల్యే సీతక్క రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అంకిత్‌కు అందజేశారు. అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా పోరిక పోమానాయక్, మల్యాల మనోహర్ సైతం నామినేషన్లు వేశారు. అంతకుముందు సీతక్క గట్టమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇప్పటి వరకు ములుగు నియోజకవర్గానికి మొత్తం ఐదు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా, ఆర్వో కార్యాలయానికి 100 మీటర్ల దూరం వరకు ప్రచారం నిర్వహించకూడదనే నిబంధన ఉన్నప్పటికీ వాటిని పాటించకుండా కాంగ్రెస్ నాయకులు జెండాలతో 100 మీటర్ల దూరాన్ని దాటి ఆర్వో కార్యాలయానికి అతి సమీపం వరకు చేరుకున్నారు. పోలీసులు వారిని నియంత్రించే ప్రయత్నం చేసినా వారి మాట వినకుండా ఇష్టారీతిలో వ్యవహరించారు. ఈ విషయమై ఎన్నికల అధికారులు కాంగ్రెస్ నాయకుల తీరుపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.


ఆర్వో అంకిత్‌కు నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న సీతక్క

## అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

- డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతి కుమార్
- వ్యాక్సినేషన్‌పై రివ్యూ సమావేశం

మంగపేట, నవంబర్ 8 : వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ములుగు డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్ కుమార్ అన్నారు. చిన్న పిల్లల వ్యాక్సినేషన్, ఇతర నేషనల్ ప్రోగ్రామ్స్‌పై బుధవారం మంగపేట, చుంచుపల్లి, బ్రాహ్మణపల్లి పీహెచ్‌సీ సిబ్బందితో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల వ్యాక్సినేషన్‌తో పాటు, ఇతర అన్ని ప్రోగ్రామ్‌లలో టార్గెట్‌ను అధిగమించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మూడు పీహెచ్‌సీల డాక్టర్లు స్వప్నిత, యమున, కారం నిఖిల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విపిన్ కుమార్

## వాహనాల తనిఖీ

వాజేడు, నవంబర్ 8 : మండలంలోని పూసూరు బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై బుధవారం ఎస్సై చావాళ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి పోయే వాహనాలను ఆపి బ్యాగులు సోదా చేశారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. సరైన ధ్రువ పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.


వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై



ఫ్లాగ్ మార్చ్ సందర్భంగా మాట్లాడుతున్న సీఐ శంకర్

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

గోవిందరావుపేట, నవంబర్ 8 : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని పస్రా సీఐ శంకర్ పిలుపునిచ్చారు. మండలంలోని సోమలగడ్డ, రంగాపూర్ గ్రామ పంచాయతీల పరిధిలో బుధవారం సాయంత్రం పస్రా ఎస్సై మస్తాన్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేయాలన్నారు. గ్రామాల్లోకి అపరిచితులెవరైనా వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీఎఫ్, సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధులను గుర్తించాలి

**ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారి పవన్ కుమార్**

ఏటూరునాగారం, నవంబర్ 8 : జిల్లాలోని ప్రతీ పీహెచ్‌సీ పరిధిలో అసంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎన్‌సీడీ జిల్లా ప్రోగ్రాం అధికారి పవన్ కుమార్ కోరారు. ఐటీడీఏలో బుధవారం వైద్యాధికారులు, పల్లె దవఖాన వైద్యులు, ఏఎన్‌ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధుమేహం, రక్తపోటు వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మందులు అందజేయాలని సూచించారు. అన్ని జాతీయ కార్యక్రమాల్లో పనిచేసే అంశాలపై ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎన్‌సీడీ జిల్లా కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, వైద్యులు సుమలత, అభినవ్, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.